


To reduce the horrifying statistics of violence against women, Women's Studies Centre of KBN College held a webinar on 25th November, 2020 by Smt. Ch. Radha Kumari, Advocate, HighCourt-AP. In the webinar men and boys are encouraged to wear white ribbons as a symbol of their opposition to violence against women.

On that day she asked all male students to practice tolerance, respect and kindness, and to stand up against male violence, bullying and sexism in all forms and all the students are promised to never commit, excuse or remain silent about violence against women. This promise is something that shouldn't be taken lightly and should be backed up by action.







# మహిళా సాధికారతతోనే అభ్యున్నతి

## న్యాయవాది చంద్రగిరి రాధాకుమారి

**వన్‌టౌన్:** మహిళా సాధికారతతోనే మహిళాభ్యున్నతి సాధ్యమని న్యాయవాది చంద్రగిరి రాధాకుమారి అన్నారు. కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల రక్షణపై సదస్సు కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని చెప్పారు. అయినా వారి పట్ల వివక్షత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. తోటి మహిళలను సోదరి భావంతో చూడాలని చెప్పారు. మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభ్యున్నతి సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, స్టడీ సెంటర్ కో–కన్వీనర్ డాక్టర్ కృష్ణవేణి తదితరులు మాట్లాడారు.



మాట్లాడుతున్న రాధాకుమారి

సాక్షి Thu, 26 November 2020
https://epaper.sakshi.com/c/56612602

## అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్న మహిళలు

వన్‌టౌన్, నవంబర్ 25 (ప్రభన్యూస్) : దేశంలో మహిళలు అన్ని రంగాల్లోను విజయం సాధిస్తూ మగవారికి దీటుగా నిలుస్తున్నారని ప్రముఖ మహిళా న్యాయవాది చంద్రగిరి రాధాకుమారి అన్నారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకుని మహిళల రక్షణపై సదస్సు కార్యక్రమాన్ని బుధవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. చంద్రగిరి రాధాకుమారి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. పురుషులతో పాటుగా మహిళలు ఏ రంగంలోను తీసిపోని విధంగా అత్యున్నత స్థాయికి చేరుకుంటున్నారని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ మాట్లాడుతూ మహిళా సాధికారతను సాధించేందుకు తమ కళాశాల పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. స్టడీ సెంటర్ కోకన్వీనర్ డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ
Thu, 26 November 2020
https://epaper.prabhanews.com/c/56612683

## మహిళల రక్షణపై సదస్సు

**వన్‌టౌన్, నవంబరు 25** : దేశంలో మహిళలు అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారని ప్రముఖ మహిళా న్యాయవాది రాధాకుమారి అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల రక్షణపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ మాట్లాడుతూ మహిళా సాధికారతను సాధించేందుకు తమ కళాశాల పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. స్టడీ సెంటర్ కో-కన్వీనర్ డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
Thu, 26 November 2020
https://epaper.andhrajyothy.c